జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

నల్గొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 20 ఆగస్టు 2026 పేజీలు:13






## గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ

**నాంపల్లి, ఆగస్టు,19(ప్రజా జ్యోతి):** మండలంలోని తుమ్మలపల్లి గ్రామ ప్రజల సౌకర్యార్థం నిర్మించనున్న నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి బుధవారం భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామ పెద్దలు, ప్రజలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ భవనం నిర్మాణంతో ప్రజలకు సేవలు మరింత అందుబాటులోకి వస్తాయని, గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు ఇది కేంద్రంగా నిలుస్తుందని వారు తెలిపారు.

వివరాలు 2లో



# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కుంభం కు ధన్యవాదములు తెలిపిన సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

## - భూ నిర్వాసితుల నిధులు విడుదల పై హర్షం

**భువనగిరి,రూరల్ ఆగస్ట్ 19 (ప్రజాజ్యోతి)**

బస్వాపూర్ రిజర్వాయర్ ముంపు గ్రామమైన బి.ఎన్. తిమ్మాపురం గ్రామస్తులు స్థానిక సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి,ఆధ్వర్యంలో భువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో కలిసి కృతజ్ఞతలు తెలిపారు.ఆర్అండ్ఆర్,భూ సేకరణ కోసం,రూ.206 కోట్ల నిధులు విడుదల కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం ఎమ్మెల్యే తో కలిసి గ్రామస్థులు ర్యాలీగా అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుని డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

వివరాలు 2లో

# బీ ఎన్ తిమ్మాపూర్ నిర్వాసితులకు రూ.124 కోట్లు మంజూరు

**భువనగిరి,ఆగష్టు 19 (ప్రజాజ్యోతి)**

భువనగిరి మండలం బస్వాపూర్,రిజర్వాయర్ ముంపు గ్రామమైన బీఎన్ తిమ్మాపురం నిర్వాసితులకు ఎట్టకేలకు ఊరట లభించింది.గత 18 ఏళ్లుగా నష్టపరిహారం కోసం ఎదురు చూస్తున్న నిర్వాసితులకు ఆర్అం డ్ఆర్ ఇళ్ల నష్టపరిహారం కింద రూ.124 కోట్లు విడుదలయ్యాయి.

☞ మిగతా 2 లో








# చేయూత ఫించన్లపై వార్డు అధికారులతో సమీక్ష సమావేశం

- అర్హులైన ఏ ఒక్కరి పెన్షన్ కూడా రద్దు కాకూడదు పూర్తి బాధ్యత వార్డు ఆఫీసర్లదే
- దరఖాస్తు ఫారాలను క్షుణ్ణంగా పరిశీలించాలి- పొరపాట్లు జరిగితే చర్యలు తప్పవు - కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డి

**భువనగిరి ఆగస్ట్ 19(ప్రజాజ్యోతి)**

భువనగిరి పురపాలక సంఘం కార్యాలయంలో చేయూత ఫించన్ల అమలుపై వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఇట్టి సమావేశంలో కమిషనర్ వార్డు అదికారులకు దిశ నిర్దేశం చేశారు.ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకుండా, ప్రతి దరఖాస్తు దారుని కవర్ చేసేలా వార్డు వారీగా డ్రైవ్ నిర్వహించాలి, కొత్త దరఖాస్తుల స్వీకరించాలి, అర్హత ఉన్న వారందరికీ చేయూత ఫించన్ మంజూరు నిమిత్తం ప్రక్రియ పూర్తి చేయాలి,ఇప్పటికే ఉన్న లబ్ధిదారుల జాబితాను మరోసారి క్షేత్రస్థాయిలో పూర్తి పారదర్శకతతో వెరిఫై చేయాలి, ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలి.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ,చేయూత ఫించన్ లో ఒక్క అర్హుడు కూడా మిగిలిపోకూడదని,ఈ బాధ్యత పూర్తిగా వార్డు అధికారులదే నని స్పష్టం చేశారు..

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ఎమ్మెల్యే కుంభం కు ధన్యవాదములు తెలిపిన - సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి

మొదటిపేజీ తరువాయి



అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిచిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కుంభం అనిల్ కుమార్ రెడ్డి,మాట్లాడుతూ.. బస్వాపూర్ రిజర్వాయర్ కోసం భూములు కోల్పోయిన రైతులు,నిర్వాసితులకు పూర్తిస్థాయిలో న్యాయం చేయడమే తన ప్రధాన లక్ష్యమని అన్నారు. గతంలో ఆర్అండ్ఆర్, భూసేకరణకు అవసరమైన నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు.ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం బి.ఎన్. తిమ్మాపురం గ్రామస్థుల సమస్యను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లామని, వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి రూ.206 కోట్ల ఆర్అండ్ఆర్, భూసేకరణ నిధులను విడుదల చేశారని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారికి భువనగిరి నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.బస్వాపూర్ ప్రాజెక్టు పూర్తయితే భువనగిరి వలిగొండ,నకిరేకల్ రామన్నపేట,తుంగతుర్తి ప్రాంతాల రైతులకు సాగునీరు అందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.మూసీ మురుగు నీటిపై ఆధారపడకుండా గోదావరి జలాలతో రైతులు సాగు చేసుకునేలా బస్వాపూర్ ప్రాజెక్టును పూర్తి చేయడంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హయాంలో బస్వాపూర్ రిజర్వాయర్‌లో ఐదు టీఎంసీల నీటిని నింపి రైతులకు సాగునీరు అందించేందుకు కృషి చేస్తున్నామని,ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కెనాల్ ద్వారా దిగువ ప్రాంతాలకు నీరు చేరేందుకు నేషనల్ హైవే వద్ద అవసరమైన పనులు చేపట్టామని,బునాదిగాని ధర్మారెడ్డి,పిల్లాయిపల్లి కాల్వల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు.బస్వాపూర్ ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడంతో పాటు, నిర్వాసితులకు పూర్తి స్థాయిలో న్యాయం చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యేకుంభం అనిల్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ తంగళ్లపల్లి శ్రీవాణి- రవికుమార్,వైస్ చైర్మన్ పోతం శెట్టి మంజుల మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖా- బాబురావు, ఆత్మ చైర్మన్ కృష్ణారెడ్డి,వెంకటేశ్వర్లు,పి ఏ సి ఎస్ చైర్మన్లుసతీష్ పవన్ శ్యామ్ గౌడ్,,పట్టణ కౌన్సిలర్లు భువనగిరి నియోజ కవర్గం లోని మండలాల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు బి.ఎన్.తిమ్మాపురం గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# బీ ఎన్ తిమ్మాపూర్ నిర్వాసితులకు రూ.124 కోట్లుమంజూరు

మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలతో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి చేసిన కృషి,ఫలితంగానే నిధులు విడుదలయ్యాయని సర్పంచ్ ఎడ్ల వెంకట్ రెడ్డి తెలిపారు.మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే నిర్వాసితుల సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే.పలుమార్లు అసెంబ్లీలో సమస్యను ప్రస్తావించడంతో పాటు ముఖ్యమంత్రి,మంత్రులను కలిసి నిధుల విడుదలకు కృషి చేశారని తెలిపారు.ఆరు నెలల్లోపు నష్టపరిహారం,ఇప్పిస్తానని ఇచ్చిన మాటను గడువులోపే నిలబెట్టుకున్నారని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.రైతులకు సాగునీరు'ప్రాంతానికి ప్రయోజనంబస్వాపూర్ రిజర్వాయర్ నీటితో భువనగిరి నియోజకవర్గంలోని వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుందని,భవిష్యత్తులో నీటి సమస్యకు పరిష్కారం లభిస్తుందని సర్పంచ్ పేర్కొన్నారు.రిజర్వాయర్ కింద ఆధారపడే రైతులకు సాగునీరు అందడంతో నియోజకవర్గం సస్యశ్యామలం కానుందని ఆశాభావం వ్యక్తం చేశారు.నిధులు విడుదల చేయించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి బీఎన్ తిమ్మాపురం మాజీ సింగిల్ విండో చైర్మన్ ఎడ్ల సత్తిరెడ్డి,గ్రామ సర్పంచ్ ఎడ్ల వెంకట్‌రెడ్డి, గ్రామస్థులు కృతజ్ఞతలు తెలిపారు.



# గ్రామపంచాయతీ నూతన భవన నిర్మాణానికి భూమి పూజ



మొదటిపేజీ తరువాయి

భవన నిర్మాణ పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అకిటి ప్రమీల, సర్పంచులు రూపా విష్ణువర్ధన్ రెడ్డి, కలకొండ దుర్గయ్య, యేసు, ఉప సర్పంచులు వెల్గపురి సుభద్ర, పానగంటి నిర్మల వెంకటయ్య, శ్రీను, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు ప్రారంభమైన తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం

**దేవరకొండ, పి ఏ పల్లి, ఆగస్ట్ 19,( ప్రజా జ్యోతి ) :**

పి ఏ పల్లి మండలం దుగ్యాల గ్రామంలో ఎంతో కాలంగా సిబ్బంది కొరత మరియు ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రారంభానికి నోచుకోని దుగ్యాల తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. పి ఏ పల్లి మండల విద్యాధికారి శ్రీ దన్నె రాజు గారి ఆధ్వర్యంలో ఈ రోజు వసతి గృహాన్ని ఘనంగా ప్రారంభించారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ హాస్టల్ ప్రారంభం కావడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి శ్రీ దన్నె రాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత బాలికలకు సురక్షితమైన వసతి కల్పించడంతో పాటు, వారు ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడమే ఈ వసతి గృహం ముఖ్య లక్ష్యమని తెలిపారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థినులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు, పరిశుభ్రత మరియు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ శ్రీ విజయభాస్కర్, పీజీటీ ఉపాధ్యాయురాలు శ్రీమతి సరిత, శారీరక విద్యా దర్శకులు పిఇటి శ్రీ మల్లేశ్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.







## జర్నలిస్టు కుటుంబానికి గాదరి చేయూత.. డయాలసిస్ కోసం రూ.20 వేల సాయం

**తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):**



మండల పరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన సాక్షి దినపత్రిక మండల విలేకరి వర్ధెల్లి వీరమల్లు కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతున్నారు. విషయం తెలుసుకున్న తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే డా. గాదరి కిశోర్ కుమార్ బుధవారం వీరమల్లు ను పరామర్శించి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.డయాలసిస్ చికిత్స కోసం రూ.20 వేల ఆర్థికసాయం అందజేసి, వీరమల్లు కుటుంబానికి అండగా నిలిచారు. ఆరోగ్య పరిస్థితి మెరుగుపడే వరకు అవసరమైన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ఆయన భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడుదుల రమేష్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎస్ ఏ రజాక్,గుండగాని రాములు గౌడ్, మట్టపల్లి శ్రీశైలం యాదవ్, ఉప సర్పంచ్ నాగరాజు, శ్రీరామ్ రెడ్డి, గోపగాని శ్రీను, వార్డు సభ్యులు సభ్యులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సంఘం ఎన్నికల్లో ముగిసిన నామినేషన్ల పర్వం

**మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ చేనేత సహకార సంఘంలో నూతన కార్యవర్గం కోసం జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా బుధవారం తో నామినేషన్ల పర్వం పూర్తయింది.11పదవుల కోసం మొత్తం 35 నామినేషన్లు దాఖలు అయ్యాయి. చివరి రోజు ఏకంగా 24నామినేషన్లు దాఖలు అయ్యియి. జనరల్ కేటగిరీలో 28, మహిళా క్యాటగిరిలో 7 నామినేషన్లు దాఖలు అయ్యాయని, 20వ తారీఖున స్క్రూటీని, 21న,నామినేషన్ల విరమణ మరియు గుర్తుల కేటాయింపు, 25న, పోలింగ్ నిర్వహించనున్నట్లు ఎన్నికల అధికారి మహమూద్ అలీ తెలిపారు.



## ఎస్సారెస్పీ లస్కర్ ఉద్యోగుల మండల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

- మండల అధ్యక్షుడిగా గుండ గాని మహేష్ ఎన్నిక

**తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి)**

ఎస్సారెస్పీ కాలువల ఔట్సోర్సింగ్ లస్కర్ ఉద్యోగుల సంఘం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో నూతన మండల కమిటీని ఎన్నుకున్నారు.మండల కమిటీ అధ్యక్షుడిగా గుండగాని మహేష్, ఉపాధ్యక్షుడిగా కందే విక్రమ్, ప్రధాన కార్యదర్శిగా గుడిపాటి దశరథ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని, లస్కర్ ఉద్యోగుల హక్కులు, సంక్షేమం కోసం ఐక్యంగా పనిచేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులను పలువురు ఉద్యోగులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



## జిల్లా బీజేపీ ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగా ఉబ్బపల్లి నాగరాజు నియామకం

**మిర్యాలగూడ, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):**

భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగామిర్యాలగూడ పట్టణంలోని గాంధీనగర్‌కు చెందిన ఉబ్బపల్లి నాగరాజు నియమితులయ్యారు. నాగరాజు బాల్యం నుంచే సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారం, పార్టీ కార్యక్రమాల్లో చురుకైనభాగస్వామ్యంతో ముందుకు సాగారు. స్వయంసేవాకార్యక్రమాల ద్వారా ప్రజలతో మమేకమై, యువతను పార్టీ సిద్ధాంతాల వైపు ఆకర్షించడంలో తనవంతు పాత్ర పోషించారు. అనంతరం బీజేవైఎంలో వివిధ బాధ్యతలు చేపట్టి యువత సమస్యలపై, పార్టీ కార్యక్రమాల విస్తరణపై పనిచేశారు.అదేవిధంగా బీజేపీ ఎస్సీ మోర్చాలో కూడా వివిధ పదవుల్లో పనిచేస్తూ, ఎస్సీ వర్గాల సంక్షేమం,వారిహక్కులు, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కృషి చేశారు. పార్టీకి అంకితభావంతో పనిచేస్తూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించిన నేపథ్యంలో ప్రస్తుతం నల్గొండ జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శిగానియమితు లయ్యారు.ఈ సందర్భంగా నాగరాజు



మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తన నియామకానికి సహకరించిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నూకల నరసింహారెడ్డి, ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు క్రాంతి కిరణ్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకురి నరసింహ, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు బాకీ నరసింహ,మిర్యాలగూడ అసెంబ్లీ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాసరావు , మిర్యాలగూడ పట్టణ అధ్యక్షులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు, శ్రేయోభిలాషులు ప్రతి ఒక్కరికీహృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.నాగరాజు నియామకం పట్ల మిర్యాలగూడ పట్టణానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు శు భాకాంక్షలు తెలిపారు. గాంధీనగర్ నుంచి పార్టీ కార్యక్రమా ల్లో చురుకుగా పనిచేసి జిల్లా స్థాయి బాధ్యతల ను అందుకోవడం మిర్యాలగూడ పట్టణ బీజేపీ శ్రేణులకు గర్వకారణమని పలువురు పేర్కొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థినీ లు అప్రమత్తంగా ఉండాలి

## - జిల్లా వైద్య అధికారి వెంకటరమణ

### - సీజనల్ వ్యాధుల నివారణకు పరిశుభ్రతే కీలకం



**తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):**

వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉంటూ తగు జాగ్రత్తలు తీసుకోని ఆరోగ్యం కాపాడుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెండం వెంకట రమణ సూచించారు. మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల/కళాశాల లో బుధవారం వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై విద్యార్థిని లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ..ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, దోమల వృద్ధిని అరికట్టాలని సూచించారు. మలేరియా, డెంగ్యూ, చికున్‌గున్యా వంటి వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు పాటించాలన్నారు. కలుషిత నీరు, ఆహారం వల్ల టైఫాయిడ్, విరేచనాలు, కలరా, కామెర్లు వంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. నీటిని కాచి వడబోసి తాగడంతో పాటు వేడి ఆహారం తీసుకోవాలని విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కీటక జనిత వ్యాధుల నియంత్రణ అధికారి నాగరాజు, వైద్యాధికారి డాక్టర్ లింగమూర్తి, సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్, పి హెచ్ ఎన్ ఓ మాణిక్యమ్మ, ప్రిన్సిపాల్ సంధ్యారాణి, వైస్ ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి, జూనియర్ వైస్ ప్రిన్సిపాల్ అబ్జలున్నిసా బేగం, ఉపాధ్యాయులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# గుడిపల్లి రైతు వేదికలో ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన సదస్సు

**దేవరకొండ, గుడిపల్లి, ఆగస్టు 19, ( ప్రజా జ్యోతి ) :**

ఎలినో ప్రభావం వల్ల ఎదురవుతున్న వాతావరణ మార్పులను దృష్టిలో ఉంచుకుని, రైతులు సాంప్రదాయ ఆరుతడి పంటలకు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాలను పండించాలని గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం గుడిపల్లి రైతు వేదిక నందు ఎలినో ప్రభావం - ప్రత్యామ్నాయ పంటల పెసలు, కంది, సద్దలు, జొన్న సాగుపై రైతులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వం ముందు నుంచే హెచ్చరిస్తున్న ఎలినో ప్రభావం ప్రస్తుతం ఏ విధంగా ఉందో మనమంతా చూస్తున్నామని పేర్కొన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో రైతులు ఎక్కువ పెట్టుబడితో కూడిన ఆరుతడి పంటల వైపు వెళ్లకుండా, తక్కువ నీటితో పండే చిరుధాన్యాలను సాగు చేయాలన్నారు. దీనివల్ల రైతులకు పెట్టుబడి భారం తగ్గడమే కాకుండా, పంట నష్టపోయి అప్పుల ఊబిలో చిక్కుకోకుండా ఉంటారని, ఈ ఉద్దేశంతోనే ప్రభుత్వం ఆదేశాల మేరకు రైతు వేదికలో ఈ అవగాహన సదస్సు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ ఆఫీసర్ రాజు, పీఏసీఎస్ సీఈవో ప్రభాకర్, ఏఈవో దుబేర మరియు స్థానిక రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని అవగాహన సదస్సును విజయవంతం చేశారు.



# తుంగతుర్తి సర్కిల్‌లో పోలీస్ సంఘం ఎన్నికల సందడి.. బరిలో ముగ్గురు

**తుంగతుర్తి ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):**

తుంగతుర్తి సర్కిల్ పోలీస్ స్టేషన్ లో జిల్లా పోలీసు అధికారుల సంఘం ఎన్నికల సందడి మొదలైంది. బుధవారం జరిగిన ఎన్నికల్లో పోలీస్ సంఘం సభ్యులుగా అశోక్, వెంకన్న, ప్రవీణ్ సభ్యులుగా పోటీ చేస్తున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి సీఐ ఉపేందర్ రావు తెలిపారు. సర్కిల్ లో యూనిటీగా తీసుకొని ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు సర్కిల్ పరిధిలోని తుంగతుర్తి, మద్దిరాల, నూతనకల్ పోలీస్ స్టేషన్లకు చెందిన సుమారు 50 మంది కానిస్టేబుళ్లు హెడ్ కానిస్టేబుళ్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.



# నియోజక వర్గ ఆత్మ కమిటీ చైర్మన్ గా పానుగంటి నర్సింహారెడ్డి

**నాగారం ఆగస్టు 19 ప్రజా జ్యోతి.**

తుంగతుర్తి నియోజకవర్గ వ్యవసాయ సాంకేతిక నిర్వహణ సంస్థ చైర్మన్ గా నాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన పానుగంటి నరసింహారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నా పై నమ్మకంతో బాధ్యతలను అప్పజెప్పిన ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఆయన వెంట నాగారం మండల పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన వెంకట బిక్షం తిరుమలగిరి మండల పార్టీ అధ్యక్షులు సుంకర జనార్దన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర యాదగిరి వెంకట్ రెడ్డి శేఖర్ రెడ్డి సైదులు కందుకూరి లక్ష్మయ్య జిమ్మిలాల్ తదితరులు ఉన్నారు.



# లస్కర్ కమిటీ అధ్యక్షుడిగా మందుల వెంకన్న

## - కార్యదర్శిగా బండగొర్ల లింగస్వామి.. ఏకగ్రీవంగా ఎన్నిక

**నాగారం ఆగస్టు 19 ప్రజా జ్యోతి.**

నాగారం మండల లస్కర్ (నీటి పారుదల /సాగునీటి శాఖలో కాలువలు, చెరువులు, నీటి పారుదర వ్యవస్థలను పర్యవేక్షిస్తూ, నిర్వహణ పనులు చేసే క్షేత్రస్థాయి సిబ్బంది ) కమిటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కమిటీ అధ్యక్షుడిగా మందుల వెంకన్న, కార్యదర్శిగా బండగొర్ల లింగస్వామి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులకు సభ్యులు అభినందనలు తెలిపారు. లస్కర్ల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల సాధనకు కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, అశోక్, శ్రీశైలం, రాజు, శ్రీను, భరత్, లింగస్వామి, మనోజ్, నరసయ్య, పాల్గొన్నారు.





# బెల్లి ఉపేందర్ కుమార్ యాదవ్ - అలేఖ్య పెళ్లిరోజు అన్నదానం

**నార్కట్ పల్లి, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి):**

శ్రీ హరి హర పుత్ర అయ్యప్ప స్వామి గురుస్వామి బెల్లి వెంకటేశ్వర్లు, పద్మ, కుమారుడు కోడలు పెళ్లిరోజున నిరుపేదల, నిస్సహాయులకు బాటసారులకు 100మందికీ మనం స్వచ్ఛంద సంస్థలో 624 రోజున అన్నదానం చేయడం జరిగింది,బెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నా కొడుకు పెళ్లిరోజున ఇంతమంది పేదల ఆకలి తీర్చేలా ఆశీర్వదించిన ఆ భగవంతుడికి కృతజ్ఞతలు తెలిపారు. సంస్థ వ్యవస్థాపకులు ధైద నాగరాజు మాట్లాడుతూ నార్కెట్ పల్లి మండల పరిధి మరియు 40 గ్రామం లో పెద్ద గురువుగా భావించే బెల్లి వెంకటేశ్వర్లు మా సంస్థ లో అన్నదానం చేపియటం మాకు చాల సంతోషంని ఇచ్చింది. ఈ రోజు , వారి చేతిమిదిగా గుడిలో ఎన్నో అన్నదానంలు, మాలలు, గుడి నిర్మాణంలు చేపట్టి వాటి యోగక్షేమలు చూసుకుంటున్న వ్యక్తి బెల్లి వెంకటేశ్వర్లు , ఇలాగే ఇంకా ఎన్నో మంచి పనులకు శ్రీకారం చుట్టాలి అని, వారి కుటుంబం ఆయురారోగ్యాలతో క్షేమంగా ఉండాలి అని కోరారు. ఈ కార్యక్రమం లో 12వార్డ్ మెంబర్ బోయపల్లి శ్రీను,తదితరులు పాల్గొన్నారు.

# గడువులోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పూర్తి చేయాలి

## - తొండ లో నిర్మాణ పనులు పరిశీలించిన

## తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామెల్




**తుంగతుర్తి (తిరుమలగిరి), ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):**

తిరుమలగిరి మండల పరిధిలోని తొండ గ్రామంలో సుమారు రూ.200 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు బుధవారం స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటిస్తూ వేగవంతంగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.



విద్యార్థులకు అన్ని వసతులు అందుబాటులో ఉండేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. 18 నెలల్లోగా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.విద్యార్థులకు మెరుగైన విద్యా వసతులు కల్పించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు సూచించారు.

# ప్రిన్సిపల్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

## - ఇద్దరు పదో తరగతి విద్యార్థులే నిందితులు - కక్ష.. జల్సాల కోసం దోపిడీ పథకం

## - రూ.1.54 లక్షల నగదు, కత్తి, ఐఫోన్ స్వాధీనం



**కొండమల్లేపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లాలో సంచలనం సృష్టించిన నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపల్ కల్లు రూపారెడ్డి హత్య కేసు మిస్టరీని జిల్లా పోలీసులు ఛేదించారు. పాఠాలు చెప్పిన గురువుపైనే కక్ష పెంచుకుని, ఆమె వద్ద ఉన్న నగదును దోచుకునేందుకు పథకం రచించి హత్యకు పాల్పడినట్లు ఇద్దరు పదో తరగతి విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. హత్యకు ముందు మృతురాలు చివరిసారిగా పలికిన 'బాబు' అనే మాట కేసు దర్యాప్తును కీలక మలుపు తిప్పింది.హత్య కేసును సవాలుగా తీసుకున్న జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ దేవరకొండ డీఎస్పీ ఆధ్వర్యంలో ఐదు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. సుమారు 40 మంది అధికారులు, సిబ్బంది రంగంలోకి దిగి 80 మందికి పైగా అనుమానితులను విచారించారు. హత్య జరిగిన ప్రాంతానికి 30 కిలోమీటర్ల పరిధిలోని 70 సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలించారు. ఫోరెన్సిక్ ఆధారాలు, వేలిముద్రలు, డాగ్ స్క్వాడ్, సాంకేతిక సమాచారం ఆధారంగా దర్యాప్తు చేపట్టారు.

**విద్యార్థులపైకి మళ్లిన దర్యాప్తు**

హత్య జరగడానికి ముందు రూపారెడ్డి తన చిన్నమ్మతో ఫోన్‌లో మాట్లాడుతుండగా చివరిసారిగా 'బాబు' అని పలికారు. అనంతరం ఫోన్ స్విచ్ ఆఫ్ కావడంతో ఈ మాట ఎవరిని ఉద్దేశించి అన్నారనే కోణంలో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. రూపారెడ్డి పాఠశాల విద్యార్థులను సాధారణంగా 'బాబు' అని పిలుస్తారని గుర్తించిన పోలీసులు విద్యార్థులపై దృష్టి సారించారు.పాఠశాల తిరిగి ప్రారంభమైన తర్వాత విద్యార్థుల కదలికలను పరిశీలించారు. రెండు రోజులుగా పాఠశాలకు హాజరుకాని కొందరు విద్యార్థులపై నిఘా పెట్టారు. సీసీ కెమెరా దృశ్యాలు, ఇతర సాంకేతిక ఆధారాలతో ఇద్దరు విద్యార్థులపై అనుమానం బలపడింది.బుధవారం ఉదయం బైక్‌పై వెళ్తున్న ఇద్దరు విద్యార్థులను దొనియాల క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీ చేయగా వారి వద్ద రూ.1.54 లక్షల నగదు లభించింది. నగదులోని మూడు రూ.500 నోట్లపై రక్తపు మరకలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో హత్య కేసు గుట్టు రట్టయింది.

**కక్షతో పాటు డబ్బుపై ఆశ**

ఇద్దరు విద్యార్థులు నాగార్జున గ్రామర్ కాన్సెప్ట్ స్కూల్‌లో పదో తరగతి చదువుతూ హాస్టల్‌లో ఒకే గదిలో ఉంటున్నట్లు పోలీసులు తెలిపారు. గతంలో డబ్బుతో ప్రిన్సిపల్‌కు దొరికిపోవడంతో తల్లిదండ్రుల సమక్షంలో మందలించారని, దీనిపై ఆమెపై కక్ష పెంచుకున్నట్లు విచారణలో వెల్లడైంది.ప్రిన్సిపల్ వద్ద పెద్ద మొత్తంలో నగదు ఉంటుందని భావించిన ఇద్దరూ దోపిడీకి పథకం రచించినట్లు పోలీసులు తెలిపారు. నేరానికి పాల్పడిన తర్వాత ఆధారాలు దొరకకుండా ఎలా ఉండాలనే అంశాలపై సోషల్ మీడియా, యూట్యూబ్‌లో అన్వేషించినట్లు విచారణలో వెల్లడైంది.

**వారం రోజుల రెక్కీ**

హత్యకు వారం రోజుల ముందే ప్రిన్సిపల్ కదలికలను గమనించినట్లు పోలీసులు తెలిపారు. హత్య జరిగిన రోజు ఎరుపు రంగు హుడీ టీషర్ట్, ప్యాంట్ ధరించి, కత్తి, గ్లౌజులు, మాస్కులు సమకూర్చుకున్నట్లు పేర్కొన్నారు.రూపారెడ్డి ఇంటి వద్ద ఒకరు బయట నిఘా ఉంచగా, మరొకరు వెనుక భాగం నుంచి ఇంట్లోకి ప్రవేశించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. వంటగది ద్వారా ఇంట్లోకి వెళ్లి రూపారెడ్డిపై కత్తితో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు.అనంతరం బెడ్‌రూమ్‌లో ఉన్న నగదును తీసుకుని వెనుక గోడ దూకి పరారయ్యారని పేర్కొన్నారు. కత్తి, గ్లౌజులు, మాస్క్ తదితర వస్తువులను చెట్ల పొదల్లో పడేసి, కొంత దూరం వెళ్లిన తర్వాత బట్టలు మార్చుకున్నట్లు తెలిపారు.






**రూ.1.54 లక్షలు స్వాధీనం**

నిందితుల నుంచి రూ.1.54 లక్షల నగదు, మృతురాలి ఐఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తి, రెండు సెల్‌ఫోన్లు, గ్లౌజులు, మాస్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.ఈ కేసును ఛేదించడంలో కృషి చేసిన దేవరకొండ డీఎస్పీ ఎం.వి. శ్రీనివాసరావు, మల్లెపల్లి సీఐ ఎ. నవీన్ కుమార్, సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ ఎం. జితేందర్ రెడ్డి, మల్లెపల్లి ఎస్ఐ ఎ. రమేష్‌తో పాటు ప్రత్యేక బృందాల్లో పనిచేసిన అధికారులు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించి రివార్డులు ప్రకటించారు.నేరస్తులు ఎంత తెలివిగా వ్యవహరించినా, శాస్త్రీయ ఆధారాలు, సాంకేతిక పరిజ్ఞానం, సమన్వయంతో కూడిన దర్యాప్తు ద్వారా నేరాలను ఛేదించవచ్చని ఎస్పీ శరత్ చంద్ర పవార్ పేర్కొన్నారు.



# ఘనంగా 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

హుజూర్ నగర్ ఆగస్ట్ 19 (ప్రజా జ్యోతి)

ఫోటోగ్రఫీ రంగానికి పునాది వేసిన మహనీయుడు, ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యూర్‌ను స్మరించుకుంటూ 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని హుజూర్‌నగర్ ఫోటో & వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జక్కుల మురళి జెండాను ఆవిష్కరించి మాట్లాడారూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక చిత్రం కాదని, మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను, ముఖ్యమైన సంఘటనలను భవిష్యత్ తరాలకు అందించే అద్భుతమైన కళ అని అన్నారు. ఫోటోగ్రఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో లూయిస్ డాగ్యూర్ చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చేపూరి లక్ష్మణ్, రాష్ట్ర సభ్యులు రామ్‌శెట్టి కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు కప్పల హరికృష్ణ, కుటుంబ భరోసా ఇన్‌చార్జి జడ సాయి, హుజూర్‌నగర్ మాజీ అధ్యక్షులు నాగరాజు, చేపూరి శేషు, ఉపాధ్యక్షులు చలవది సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్ కాట గోపి, ప్రచార కార్యదర్శి అలవాల రవి, దుంపల రాజేష్, చందు, సహాయ కార్యదర్శి మురళి, బట్టు స్వామి, చిక్కుళ్ల కిరణ్ తదితర ఫోటో & వీడియో గ్రాఫర్స్, డిజైనర్స్, మిక్సింగ్ యూనిట్ నిర్వాహకులు, స్టూడియో నిర్వాహకులు పాల్గొన్నారు.

# గిరిజన తండాల పరిరక్షణే ధ్యేయం

హాలియా,ఆగస్టు19(ప్రజా జ్యోతి)

లంబాడీ గిరిజన తండాల పరిరక్షణే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర గిరిజన సంఘం బృహత్తర సామాజిక పోరాటానికి శ్రీకారం చుట్టారు. తండాల్లో విస్తరిస్తున్న గంజాయి,డ్రగ్స్ సంస్కృతిని అరికట్టడంతో పాటు ఆడపిల్లలు, మహిళలపై జరుగుతున్న వేధింపులు,హింసను రూపుమాపేందుకు సమరశంఖం పూరించారు. తండాలను వ్యసన రహితంగా తీర్చిదిద్ది, మహిళలకు సంపూర్ణ రక్షణ కల్పించడమే ఈ ఉద్యమ ముఖ్య ఉద్దేశమని సంఘం ప్రకటించింది. రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు రవినాయక్ నేతృత్వంలో సాగుతున్న ఈ పోరాటంలో భాగంగా తండా స్థాయిలో ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. విద్యావంతులు,యువతను ఏకం చేస్తూ విస్తృత చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ మహిళలపై జరుగుతున్న హింసకు వ్యతిరేకంగా చట్టపరమైన,సామాజిక పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. తండాల సమగ్ర వికాసం, భద్రత కోసం సాగుతున్న మహోద్యమంలో గిరిజనులందరూ భాగస్వాములు కావాలని సంఘం పిలుపునిచ్చింది.



# విద్యార్థినీ లకు అండగా ‘ పోలీస్ అక్క‘

## - కస్తూరిబా విద్యాలయంలో ‘పోలీస్ ప్రజాభరోసా

తుంగతుర్తి, ఆగస్టు 19,(ప్రజా జ్యోతి):

మహిళలు, బాలికల భద్రతకు మరింత భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ‘ పోలీస్ అక్క‘ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వ హిస్తున్నట్లు తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఉపేందర్ రావు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం ఎస్సై క్రాంతి ఆధ్వర్యంలో ‘పోలీస్ ప్రజాభరోసా’ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ ఉపేందర్ రావు మాట్లాడుతూ.. విద్యార్థినులకు మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, రహదారి భద్రత, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల రక్షణకు ‘పోలీస్ అక్క’ సేవలతో పాటు అత్యవసర సమయంలో డయల్ 112ను వినియోగించుకోవాలని సూచించారు. సమస్యలు ఎదురైతే భయపడకుండా వెంటనే పోలీసులను ఆశ్రయించాలని అధికారులు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, పోలీస్ సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.



# పట్టణంలో కుక్కల బెడదను నివారించాలి : కౌన్సిలర్ జాలిగం విఘ్నేష్

భువనగిరి ఆగస్ట్ 19 (ప్రజాజ్యోతి)

భువనగిరి పట్టణంలో కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడాలని మునిసిపల్,కమిషనరుకి 22,34,వ వార్డుల కౌన్సిలర్లు మరియు కో అప్షన్ సభ్యులు కలిసి వినతిపత్రం అందిం చడం జరిగింది. కుక్కల వల్ల చిన్నపిల్లలు,వృద్ధులు భయపడుతూ తిరగాల్సిన పరిస్థితి ఉందని, కావున వెంటనే చర్యలు చేపట్టి కుక్కల బెడద నుండి ప్రజలకు రక్షణ,కల్పించాలని అలాగే గతంలో కుక్కలను పట్టిన కాంట్రాక్టరు ఏబీసీ వ్యాక్సి నేషన్ సరిగ్గా చేయ లేదని నిబంధనల ప్రకారం సదరు కాంట్రాక్టరు పై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జాలిగం విఘ్నేష్, సరగడ రాజ్యలక్ష్మి అమర్, కో అప్షన్ సభ్యులు సుజయత్ అలీ కౌసర్ పాల్గొన్నారు.



# ఒక ఫోటో కోట్ల మాటలకు సమానం

## - ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

హాలియా,ఆగస్టు19(ప్రజా జ్యోతి)

ఉమ్మడి అనుముల మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివ ల్యాబ్ నుండి హాలియా ప్రధాన కూడలి వరకు ఫోటోగ్రాఫర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కెమెరా సృష్టికర్త చార్లెస్ లూయిస్ డాగురే చిత్రపటానికి మండల అధ్యక్షుడు గుండెబోయిన నాగరాజు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పసుపులేటి కృష్ణ అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. ఒక చిత్రం కోట్ల మాటలు మాట్లాడుతుంది. ఒక చిత్రం వేల ప్రశ్నలు సంధిస్తుంది. ఒక చిత్రం లక్షల సమాధానాలకు సమానమని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు నడ్డి మల్లేష్, గౌరవ అధ్యక్షుడు చవ్వా వెంకట్ రెడ్డి,మండల కోశాధికారి యడవల్లి గురువయ్య, ఉపాధ్యక్షుడు గడ్డమీది నాగార్జున,రేఖ,శ్రీరామ్,సంజీవ్ రెడ్డి,విజయ్,మురారి సైదులు,చారి,గురజాల మహేష్,సందీప్,విక్రమ్, శ్రీను,గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# నానో యూరియా, డిఏపిలతో రైతుకు లాభం..!

## - తెగుళ్ళ నివారణలో రసాయన మందుల వినియోగం కంటే జీవ యాంత్రిక విధానం మేలు

## - అవగాహన సదస్సులో ఏవో రుష్యే ద్రమణి




**మిర్యాలగూడ, ఆగస్టు 19,( ప్రజాజ్యోతి ):**



నానో యూరియా, నానో డీఏపీ వినియోగం తో రైతులకు లాభం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారిని ఎం.ఋష్యే ద్రమణి అన్నారు. నానో యూరియా, డి ఏ పి వినియోగం మరియు సమీకృత తెగుళ్ల నిర్వహణపై మండలంలోని చింతపల్లి, కిష్టపురం గ్రామాలలో 'ఆత్మ' ఆధ్వర్యంలో బుధవారం డెమాన్‌స్ట్రేషన్లు, రైతు అవగాహనసమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో రైతులకు నానో యూరియా, నానో డీఏపీ వినియోగ విధానం, ప్రయోజనాలు వివరించారు. నానో యూరియా, నానో డీఏపీలు ద్రవ రూపంలో లభించే ఆధునిక నానో ఎరువులని, పంట అవసరాన్ని బట్టి సిఫారసు చేసిన మోతాదులో నీటిలో కలిపి ఆకులపై పిచికారీ చేయడం ద్వారా మొక్కలకు పోషకాలు అందించవచ్చని అధికారులు వివరించారు. పంట ఎదుగుదల దశలో, అలాగే పూత/పిందె దశలో ఆకుల పైభాగం మరియు క్రింది భాగం తడిసేలా పిచికారీ చేయాలనిసూచించారు. వీటి వినియోగం ద్వారా పోషకాల సమర్థ వినియోగం, రవాణా మరియు నిల్వలో సౌలభ్యంకలుగుతుందని తెలిపారు. అదేవిధంగా సమీకృత తెగుళ్ల నిర్వహణ లో రసాయన పురుగు మందులపై పూర్తిగా ఆధారపడకుండా జీవ, యాంత్రిక మరియు ఇతర పద్ధతులను సమన్వయం చేసుకుని తెగుళ్లను నియంత్రించ వచ్చని రైతులకు వివరించారు. దీని ద్వారాపురుగుమందుల వినియోగం, సాగు ఖర్చులు తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణ, మిత్ర పురుగుల సంరక్షణ, పురుగుమందుల నిరోధకత ఏర్పడకుండా నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఈఓ పార్వతి, బీటీఎం గిరి, రవి, నాగరాజు, కృష్ణారెడ్డి, లింగనాయక్, రవి, రంగారెడ్డి తదితరులు పాల్గొని రైతులకు అవగాహన కల్పించారు.

---

# ముప్పారం గ్రామంలో ఎంపిడిఓ అకస్మిక తనిఖీ

**నిడమనూరు ఆగష్టు 19(ప్రజాజ్యోతి):**

మండలంలోని ముప్పారం గ్రామంలో బుధవారం నిడమనూరు ఇంచార్జ్ ఎంపిడిఓ ఇమామ్ అకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ముప్పారం గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాల పనులు ఏవిధంగా జరుగుతున్నాయి.అదేవిధంగా వన నర్సరీ, కంపోస్టు తయారీ విధానం, డంపింగ్ యార్డ్ లతో పంచాయతీ రీకార్డులు పర్యవేక్షణ చేశారు.అదేవిధంగా సామాజిక పెన్షన్లను పంపిణీ కార్యక్రమం పరిశీలించారు.ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బాలాజీ నాయక్ , తదితరులు పాల్గొన్నారు .



# నిరుపేద రైతులు, పేదల సమస్యలపై ప్రభుత్వం దృష్టి సాధించాలి

## - బొల్లం మల్లయ్య యాదవ్

**మోతె, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**



నిరుపేద రైతులు, పేదల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సాధించాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మోతె మండల పరిధిలోని మామిళ్లగూడెం సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.కోదాడ నియోజకవర్గంలో అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని, గ్రామాల వారీగా నిజమైన లబ్ధిదారులను గుర్తించి పారదర్శకంగా ఇళ్లను కేటాయించాలని కోరారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయ జోక్యానికి తావులేకుండా అర్హత ఆధారంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని అన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలి.మోతె మండలానికి రూ.5 వేల కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు మంజూరు చేశామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ, పనులను వేగవంతం చేయడంలో నిర్లక్ష్యం చేస్తోందని మల్లయ్య యాదవ్ ఆరోపించారు. ప్రాజెక్టు పూర్తయితే మోతె మండలంతో పాటు పరిసర ప్రాంతాల రైతులకు సాగునీటి సమస్య కొంతవరకుపరిష్కారమవుతుందని, ఈ ప్రాజెక్టుపై రైతులు ఎన్నో ఆశలు పెట్టుకున్నారని తెలిపారు.ప్రాజెక్టు పనులు ఎప్పుడు ప్రారంభిస్తారు, ఎన్ని దశల్లో పూర్తి చేస్తారు, ఎంత మేరకు నిధులు విడుదల చేస్తారనే అంశాలపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమీక్షలు, ప్రకటనలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించి పురోగతి చూపించాలని సూచించారు.

### గ్రామీణ మౌలిక వసతులు మెరుగుపరచాలి

గ్రామాల్లో పెండింగ్‌లో ఉన్న సమస్యలను గుర్తించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి పరిష్కరించాలని కోరారు. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పాఠశాలలు, వైద్య సదుపాయాలు వంటి మౌలిక వసతులను మెరుగుపరచాలని అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను మాటల్లో కాకుండా చేతల్లో చూపించాలని, ఆర్భాటం కంటే ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపడమే ముఖ్యమని బొల్లం మల్లయ్య యాదవ్ పేర్కొన్నారు. పేదలకు ఇళ్లు, రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైతే రానున్న కాలంలో ప్రజలు తగిన సమాధానం చెబుతారని అన్నారు.

# పీహెచ్ సీ నూతన డాక్టర్ గా మణిదీప్

**నాగారం ఆగస్టు 19 ప్రజా జ్యోతి**



నాగారం మండల కేంద్రంలోని పీహెచ్ సీ ఇంచార్జి డాక్టర్ గా డా,మణిదీప్ బుధవారం భాధ్యతలు తీసుకున్నారు.గతంలో ఇక్కడ చేసిన డా,నాగరాజు జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ గా వెళ్లారు.ఈ సందర్భంగా నూతన భాధ్యతలు తీసుకున్న మణిదీప్ మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తానని తెలిపారు.

# కొనసాగుతున్న ఆమరణ నిరాహార దీక్ష

## - సంఘీభావం తెలిపిన ఎమ్మార్పీఎస్

**చింతలపాలెం, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**

పులిచింతల జెన్కోలో ఆన్ఫర్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ ఉద్యోగ భద్రత, సమస్యల పరిష్కారం కోసం చేపట్టిన ఆమరణ నిరాహార దీక్ష ఏడో రోజుకు చేరింది. వజీనేపల్లి గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొనసాగుతున్న దీక్షా శిబిరాన్ని బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు సందర్శించి ఉద్యోగులకు సంఘీభావం తెలిపారు. మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్, జిల్లా నాయకుడు బాలచంద్రుడు తదితరులు దీక్షా శిబిరానికి చేరుకుని ఉద్యోగుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పులిచింతల జెన్కోలో ఏళ్లుగా సేవలందిస్తున్న ఆన్ఫర్ ఆర్టిజన్ కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ భవిష్యత్తుపై భరోసా లేక తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గతంలోనూ ఉద్యోగులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆమరణ నిరాహార దీక్షలు, వివిధ రూపాల్లో ఆందోళనలు చేపట్టినా సమస్యకు శాశ్వత పరిష్కారం లభించకపోవడంతో మరోసారి ప్రాణాలను సైతం పణంగా పెట్టి దీక్షకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. చాలాకాలంగా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పరిష్కారం కోసం ఎదురుచూడాల్సి వస్తోందని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం, జెన్కో ఉన్నతాధికారులు స్పందించి ఉద్యోగుల డిమాండ్లను సానుకూలంగా పరిశీలించి ఉద్యోగుల ప్రాణాలకు ముప్పు వాటిల్లకముందే దీక్షను విరమింపజేసేలా చర్యలు చేపట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లకు తమ మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు.





# సైబర్ మాయలో పడకండి!

## - వ్యక్తిగత వివరాలు గోప్యంగా ఉంచాలి

## - ఎస్ఐ రవీందర్

**చౌటుప్పల్,ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

డిజిటల్ యుగంలో విద్యార్థులు సైబర్ మోసాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్ఐ రవీందర్ అన్నారు.బుధవారం మండల పరిధిలోని కోయ్యలగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సైబర్ క్రైమ్, మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయరాదని, ఓటీపీ, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని ఇతరులతో పంచుకోవద్దన్నారు.ఏవైనా అనుమానాస్పద కాల్స్ లేదా మెసేజ్‌లు వస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థి దశ ఎంతో విలువైందని, మత్తు పదార్థాల జోలికి వెళ్లి జీవితాన్ని నాశనం చేసుకోవద్దని హితవు పలికారు. క్రమశిక్షణ, సత్ప్రవర్తనతో చదువుపై దృష్టి సారించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం,పోలీస్ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

# సాగర్ నీటి విడుదలకై కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలి

## - మాజీ ఎమ్మెల్యే రంగారెడ్డి

**మిర్యాలగూడ, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):**



కృష్ణానది ఎగువ ప్రాంతాలలో ఉన్న ప్రాజెక్టులలో నీరు వచ్చి చేరుతున్నాయని ఈ క్రమంలో నాగార్జునసా గర్ ఎడమ కాల్వకు నీటి విడుదలకై కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం వత్తిడి తేవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారంమిర్యాలగూడ మండలం అన్నారం గ్రామ పరిధిలోని గద్దగూడతండాలో జాతీయ రైతు సంఘం మహాసభల గురించి రైతులకు వివరించారు. జాతీయ మహాసభ జయప్రదానికి రైతులు స్వచ్ఛందంగాస్పందించారు. నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఆయకట్టుకు నీటిని విడుదల చేసే ప్రయత్నాలు చేయాలని చెరువులు కుంటలు నింపి భూగర్భ జలాలు పెరిగేటట్లుగాచూడాలని రైతులు రంగారెడ్డిని కోరారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ ఆల్మట్టి, జూరాల, నారాయణపూర్ ప్రాజెక్టులునిండినాయని ఇంకా వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలుపుతున్నందువల్ల నీరు వచ్చే అవకాశం ఉందని వారు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మాట్లాడి కేంద్ర జలసంఘంలో తెలంగాణ కు రావాల్సిన నీటి వాటాను రాబట్టేందుకు ప్రయత్నించాలని ఆయన సూచించారు. ఆయకట్టు ప్రాంతంలో బోర్ల కింద భావుల కింద వరి సేద్యం జరుగు తుందని ఈ క్రమంలో చెరువుల్లోని నీరు తగ్గి భూగర్భ జలాలు అడుగంటే పరిస్థితి ఉందని ఆయన వివరించారు. అందుకే సాగర్ ఎడమ కాల్వ నీటితో చెరువులు, కుంటలు నింపి రైతులను ఆదుకోవాలని అధికారులు ఆ మేరకు సూచనలు చేయాలని ఆయన కోరారు. ఎల్ నీనో ప్రభావం వచ్చే సంవత్సరం కూడా ఉంటుందని అందుకే సాగుకు నీటిని విడుదల చేయకుండా మంచినీటి కొరకువినియోగిస్తామని ప్రభుత్వంభావిస్తున్నట్లుగా తెలిసిందన్నారు. నీటి కోసం రాబోయే రోజుల్లో జరిగే ఉద్యమాలకు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయనపిలుపునిచ్చారు. ఈ క్రమంలో నల్లగొండ పట్టణంలో జరిగే జాతీయ రైతు మహా సభలకు రైతులు సహకరించాలన్నారు. ఆయన వెంట సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు మల్లేష్, రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు,రవినాయక్ గ్రామస్తులు ఉన్నారు.

# నడిగూడెం పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ ఆకస్మిక తనిఖీ

## - అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
## - మహిళలు, బాలల భద్రతకు ప్రాధాన్యత
## - రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక: ఎస్పీ నరసింహ ఐపీఎస్

**నడిగూడెం, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**



నడిగూడెం పోలీస్ స్టేషన్‌ను సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ రికార్డులు, కేసుల దర్యాప్తు, ఫిర్యాదుల పరిష్కారం, సిబ్బంది పనితీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించాలని, బాధితులతో మర్యాదగా వ్యవహరించాలని సూచించారు. సైబర్ మోసాల బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మహిళలు, బాలల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని, ప్రమాద ప్రాంతాలను గుర్తించి సంబంధిత శాఖల సమన్వయంతో చర్యలు చేపట్టాలని సూచించారు. అక్రమ రవాణా, గంజాయి, ఇతర అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా కొనసాగించాలని, పాత నేరస్థుల కదలికలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించి నేరాల నియంత్రణకు సమర్థవంతమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. ఈ తనిఖీలో మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, నడిగూడెం ఎస్ఐ తేజస్వినితో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నల్లగొండ జిల్లాలో ఎస్ఐఆర్ పనులు విజయవంతం:

## - నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జె. శ్రీనివాస్
## - సోషల్ మీడియాలో విస్తృతంగా ప్రచారం త్వరితగతిన పూర్తి

**నిడమనూరు ,ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):**

నల్లగొండ జిల్లాలో ఎస్ఐఆర్ పనులు విజయవంతంగా పూర్తి అయినట్లు నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ ,ఈఆర్ఓ-87 జెసి జే. శ్రీనివాస్ అన్నారు. అనంతరం నిడమనూరు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో బుధవారం నాగార్జున సాగర్ నియోజకవర్గంలో ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకులతో, అన్ని మండలాల తహశీల్దార్లతో నల్లగొండ జెసి జె. శ్రీనివాస్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ . అన్ని రాజకీయ పార్టీలు బిఎల్ఏలు, బి ఎల్ఓ లకు సహకరించాలని తెలిపారు. అదేవిధంగానూతన ఓట్ల నమోదు .ఓట్లు ఒకే నుంచి మరో చోటికి మార్పులు నమోదు చేయనున్నట్లు తెలిపారు. నూతన ఓటర్లు చేర్పులు కొసం త్వరలో నియమం నిబంధనలు రానున్నాయి అని తెలిపారు. సర్ పనులపై వివిధ అంశాలపై చర్చించారు. 100శాతం డిజిటలైజేషన్, ఏఎస్ డి ల పరిష్కారం,డిఎస్ఈలు, లాజికల్ ఎర్రర్‌లు, హేతుబద్ధీకరణ కేసులుఎర్రర్ ,రహితంగా, నాణ్యమైన ఎస్ఐఆర్ పనులు చేయాలని సూచించారు. రేషన్ లైజేషన్ కోసం మండలాలో మొదటి విడతలో 10 గ్రామాలను ఎంపిక చేశారు. అదేవిధంగా నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ జేసీ శ్రీనివాస్ లు. ఓటర్లు ఎస్ఐఆర్ లోఎలాంటి అపోహాలు నమోదు అని స్పష్టం చేశారు. వెంటనే ఓటర్లు ఓటు హక్కు వినియోగంపై అపోహాలు ఉండకుడదు..ఎన్యుమరేటర్ లకు అధికారులకు సహకరించి తప్పులను (ఓటరు పొరాలను )సరి చేయాల్సిన బాధ్యత ఉందని ఆయన అన్నారు. సమిష్టిగా పని చేస్తే పెండింగ్ లో ఉన్న ఓటర్లు జాబితా తయారు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ జంగాల కృష్ణయ్య, డిటి ప్రవీణ్ కుమార్, తహశీల్దార్లు త్రిపురారం, గుర్రంపోడ్,అనుముల,పెద్దవూర ప్రమీల, కరుణశ్రీ, చందర్రావు, బానోతు కాశిమ్ , డిటి ప్రవీణ్ కుమార్, సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విజయ్ కుమార్ గౌడ్ మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, ఎదుల్ల వినీల్ రెడ్డి, కొండేటి శ్రీను, లక్ష్మణ్, తదితరులు, పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలను పకడ్బందీగా నిర్వహించాలి...!

## - సిడిపిఓ వేణుగోపాలరావు

**మిర్యాలగూడ, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):**

అంగన్వాడీ కేంద్రాలను పకడ్బందిగా నిర్వహించాలని మిర్యాలగూడ అర్బన్ ప్రాజెక్ట్ సిడిపిఓ వేణుగోపాలరావు అన్నారు. బుధవారం మండల పరిషత్ ఆవరణలోని రైతువేదికలో జరిగిన మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్టు సూపెర్వైజర్లు, అంగన్వాడీ టీచర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాలు సకాలంలో ఓపెన్ చేయాలని పిల్లలకు ప్రీస్కూల్ యాక్టివిటీస్ అంశ పద్ధతి ద్వారా నేర్పించాలన్నారు. అంగన్వాడి కేంద్రాలను బలోపేతంచేయా లన్నారు. ప్రీస్కూల్ పిల్లల నమోదుపెంచుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన ఎన్హెచ్టిఎస్ యాప్ లలో కేంద్ర ప్రభుత్వం రూపొందించిన పోషణ ట్రాకర్ యాప్ లలో ఏరోజుకారోజు ఆన్లైన్ చేయాలన్నారు. పిల్లలకు టిహెచ్ఆర్ ఇచ్చి ఎఫ్ఆర్ఎస్ కంప్లీట్ చేయాలని అంగన్వాడి కేంద్ర పరిధిలోబాల్యవివాహాలు జరగకుండా చూడాలన్నారు. బాల కార్మికుల నిర్మూలన జరగాలన్నారు. ఎక్కడైనా అక్రమ దత్తత తీసుకున్నట్లుగా తెలిస్తే అట్టి విషయాన్ని తమ దృష్టికితీసుకురావాలన్నారు. ఈకార్యక్రమంలో సూపర్వైజర్స్ కె.నాగమణి నజీమా బేగం మహమ్మద్, సిహెచ్.పద్మ, ఆర్.వాణి ఎ.సంధ్య, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ డిసిపిఓ గణేష్, సఖి సెంటర్ నుండి సునీత, నాగిరెడ్డి రూరల్, అర్బన్ అంగన్వాడీ టీచర్స్ పాల్గొన్నారు.





# తిరిగి విధుల్లోకి తీసుకోవాలని ఫీల్డ్ అసిస్టెంట్ల వినతి

**రామన్నపేట ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం నీర్నెముల గ్రామానికి చెందిన బాలరాజు, రామన్నపేట పట్టణానికి చెందిన చెరుకు సత్యనారాయణ గతంలో ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా పనిచేశారు. 2006 నుంచి 2019 వరకు విధులు నిర్వహించిన తమను జాబ్‌కార్డుల్లో పనిదినాలు 10 శాతానికి తగ్గిన కారణంగా విధుల నుంచి తొలగించినట్లు వారు తెలిపారు. ప్రస్తుతం వీబీజీ రామ్‌జీ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్లుగా తిరిగి పనిచేసేందుకు అవకాశం కల్పించాలని కోరారు. ఈ మేరకు బుధవారం రామన్నపేట ఎంపీడీవో ఏ. రాములు, ఏపీవో వెంకన్నకు వినతిపత్రం అందజేశారు. గతంలో సుమారు 13 సంవత్సరాల పాటు అందించిన సేవలు, తమకు ఉన్న అనుభవాన్ని పరిగణనలోకి తీసుకుని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని వారు అధికారులను విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ పథకం అమలులో తమ అనుభవాన్ని వినియోగించుకునేలా అవకాశం కల్పించాలని కోరారు.



# పోలీస్ ఆధ్వర్యంలో ప్రజా భరోసా..

**నూతనకల్, ఆగస్ట్ 19(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని బుధవారం నూతనకల్ పోలీస్ శాఖ ఆధ్వర్యంలో 'ప్రజా భరోసా' అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రజలకు శాంతిభద్రతలు, పలు సామాజిక అంశాలపై పోలీసులు సమగ్ర అవగాహన కల్పించారు.త్వరలో రాబోయే వినాయక చవితి (గణేష్ ఉత్సవాల) పండుగను పురస్కరించుకుని కాలనీవాసులు, ఉత్సవ కమిటీ సభ్యులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. పండుగ వేడుకలను భక్తిశ్రద్ధలతో, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. గ్రామాల్లో శాంతిభద్రతలను కాపాడుతూ, మతసామరస్యాన్ని పెంపొందించేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.అదేవిధంగా, రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, లైసెన్స్, హెల్మెట్ వంటివి కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఉత్సవాల సమయంలో ధ్వని కాలుష్యం లేకుండా చూడాలని, విద్యుత్ సరఫరా విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలను అప్రమత్తం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బంది, కాలనీ పెద్దలు, యువకులు మరియు ప్రజలు పాల్గొన్నారు.



# పురాతన ఆలయాలను పరిరక్షించాలి

**- వరసిద్ధి వినాయకుడికి డీఎస్పీ ప్రత్యేక పూజలు**

**చౌటుప్పల్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

పూర్వీకుల నుంచి వారసత్వంగా వచ్చిన పురాతన ఆలయాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని చౌటుప్పల్ డీఎస్పీ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో వెలసిన స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక ఆలయంలో ఆయన బుధవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అంతకుముందు ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ కమిటీ అధ్యక్షుడు రవ్వ సంతోష్ , అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ.. ఆలయాల పవిత్రతను కాపాడుతూ, వాటి అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. గ్రామంలోని ఆలయ అభివృద్ధికి కమిటీ సభ్యులు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. అనంతరం అర్చకులు డీఎస్పీకి వేదాశీర్వచనం చేయగా, కమిటీ ప్రతినిధులు తీర్థప్రసాదాలు అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు, సభ్యులు, గ్రామ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.



# పెన్షన్ దరఖాస్తుకు ఇంటి పన్నా?

## ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**

మున్సిపాలిటీలో సామాజిక భద్రతా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవాలంటే ముందుగా ఇంటి పన్ను చెల్లించాల్సిందేనని వార్డు ఆఫీసర్లు చెప్పడంతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రభుత్వం అందించే సామాజిక భద్రతా పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకునే పేదలు, వృద్ధులు, వితంతువులకు ఇంటి పన్ను చెల్లింపును తప్పనిసరి చేయడం సరికాదని పలువురు అభిప్రాయపడుతున్నారు. పెన్షన్ పొందేందుకు అర్హత ఉన్న నిరుపేదలకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి పన్ను బకాయిలు ఉండే అవకాశం ఉందని, అలాంటి వారిని ముందుగా పన్ను చెల్లించాలంటూ ఒత్తిడి చేయడం వల్ల వారు మరింత ఇబ్బందులకు గురవుతారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెన్షన్ అర్హతకు ఇంటి పన్నుతో సంబంధం ఏమిటని, అర్హత ఉన్న పేదలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక పెన్షన్ కోసం వచ్చే నిరుపేదలు, వృద్ధులు, వితంతువులను కార్యాలయాల చుట్టూ తిప్పకుండా నిబంధనలను స్పష్టంగా తెలియజేయాలని, అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకం అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



**మున్సిపల్ కమిషనర్ వివరణ:**

ఈ విషయంపై ప్రజాజ్యోతి పత్రిక మున్సిపల్ కమిషనర్ కె. అంజన్ రెడ్డిని వివరణ కోరగా, పెన్షన్ దరఖాస్తుకు ఇంటి పన్నును లింక్ పెట్టడం లేదని తెలిపారు. ఈ విధంగా వ్యవహరించిన వార్డు ఆఫీసర్లను ఇప్పటికే హెచ్చరించామని, భవిష్యత్‌లో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీలతో కలెక్టర్ సమీక్ష

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి**

**ఆగస్టు 19(ప్రజాజ్యోతి):**

ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ (ఎస్ ఐ ఆర్) ప్రక్రియలో భాగంగా పోస్ట్ డ్రాఫ్ట్ కార్యకలాపాలు,డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా ప్రచురణ తదుపరి చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో చర్చించారు.బుధవారం కలెక్టరేట్‌లోని వీసీ హాల్‌లో నిర్వహించిన సమావేశంలో డ్రాఫ్ట్ ప్రచురణ అనంతరం చేపట్టాల్సిన ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులకు కలెక్టర్ వివరించారు.డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలో ఏవైనా అభ్యంతరాలు,సందేహాలు లేదా ఫిర్యాదులు ఉంటే నిబంధనల ప్రకారం దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు డ్రాఫ్ట్ ఓటర్ల జాబితాలను అందజేసినట్లు తెలిపారు.రాజకీయ పార్టీలు తమ ప్రతినిధుల ద్వారా ఓటర్లకు సవరణ ప్రక్రియ,అభ్యంతరాలు,దరఖాస్తుల నమోదుపై అవగాహన కల్పించాలని కోరారు.ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ సజావుగా,పారదర్శకంగా జరిగేందుకు రాజకీయ పార్టీల ప్రతినిధులు జిల్లా యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.హరిసింగ్,డీఆర్వో ప్రేమ్ రాజ్,సి-సెక్షన్ సూపరింటెండెంట్



రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నుంచి సీహెచ్.రాజేశ్వరరావు,బీజేపీ నుంచి చల్లమల్ల నరసింహ,ఎం.డి.హాబిద్,బీఎస్పీ నుంచి ఎం.స్టాలిన్,బీఆర్ఎస్ నుంచి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నుంచి డి.రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# నడిగూడెంలో పోలీస్ ప్రజా భరోసా అవగాహన సదస్సు

**సైబర్ నేరాలు, డ్రగ్స్‌పై అప్రమత్తంగా ఉండాలి: సీఐ రామకృష్ణారెడ్డి**

**నడిగూడెం, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**




నడిగూడెం మండల కేంద్రంలోని కస్తూరిబా పాఠశాలలో బుధవారం పోలీస్ ప్రజా భరోసా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మునగాల సీఐ రామకృష్ణారెడ్డి విద్యార్థినులకు చట్టాలు, సైబర్ నేరాలు, మహిళల భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణ, మాదకద్రవ్యాలపై అవగాహన కల్పించారు.విద్యార్థి దశ నుంచే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. ప్రయాణాల్లో 'అరైవ్ అలైవ్' నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.మహిళలు, బాలికల భద్రతకు పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. వేధింపులకు గురైతే భయపడకుండా పోలీసులను ఆశ్రయించాలని భరోసా ఇచ్చారు. యువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నడిగూడెం ఎస్ఐ తేజస్విని పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలపై బీ ఆర్ ఎస్ చర్చకు సిద్ధం



**చండూరు ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయాలని ఉద్దేశంతో ప్రజలకు అవసరం ఉండే పథకాన్ని కొనసాగించాలని ఉద్దేశంతో సోమవారం మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. మునుగోడు నియోజకవర్గానికి గత 70 సంవత్సరాల చరిత్రలో అభివృద్ధి చేసింది ప్రభాకర్ రెడ్డి మొత్తం సీసీ రోడ్లు డ్రైనేజీలు చేయడం జరిగింది బై ఎలక్షన్ లో మునుగోడుకు అత్యధిక నిధులు తెచ్చింది కూడా ప్రభాకర్ రెడ్డి అని గుర్తు చేశారు చండూరు ను మున్సిపాలిటీ, రెవెన్యూ డివిజన్, చౌటుప్పల్ మున్సిపాలిటీ గా మార్చింది గట్టుప్పల్ మండలం చేసింది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని, గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాల తడుముకున్నట్టు ఉంది కాంగ్రెస్ నాయకుల పరిస్థితి మున్సిపాలిటీలో బస్సు షెల్టర్ ముందుగా ఒక దగ్గర కట్టాలని తీర్మానం చేసిన చైర్మన్ దాన్ని రద్దు చేసి మరొకచోట నిర్మాణ చేయడం గల కారణమేందో కాంగ్రెస్ నాయకులకే తెలియాలి. కొంతమంది నుండి డబ్బులు వసూలు చేస్తురని ఫిర్యాదులు రావడం జరిగింది. ఇదే విషయమై కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సమావేశంలో మాట్లాడినప్పుడు ఇచ్చిన వారికి తెలియాలి తీసుకున్న వారికి తెలియాలి ఆ భగవంతునికే తెలియాలని అన్నాడు తప్ప చైర్మన్ తీసుకున్నాడు అని ఎక్కడా అనలేదు ఆధారాలు లేవు అని సతీష్ తెలియజేయడం జరిగింది. ధాన్యం సేకరణల ఉకొండి గ్రామంలో ప్రతి లోడుకు 100 బస్తాలు కుంభ శ్రీనివాస్ రెడ్డి తీసినట్టు బయటపడలేదా ఎలాంటి తప్పులు చేయలేదని శ్రీనివాస్ రెడ్డి వచ్చి ప్రమాణం చేసి చెప్పి పోవాలని, రాజగోపాల్ రెడ్డి సుశీలమ్మ ఫౌండేషన్ ద్వారా సేవ చేసుకుంటూ వెళ్ళవచ్చుగా ఎమ్మెల్యే పదవి ఎందుకు మంత్రి పదవి ఎందుకు అని విమర్శించడం జరిగింది. ఎమ్మెల్యే ఎప్పుడు ఏం మాట్లాడుతాడు తెలియని పరిస్థితి తమిళనాడు తరహాలో రాజకీయాలు చేస్తానని మాట్లాడడం విడ్డూరంగా ఉందని అన్నారు ప్రభాకర్ రెడ్డి అభివృద్ధికి 40 కోట్ల రూపాయలు నిధులు తెచ్చి ఖర్చు పెట్టడం జరిగిందని ప్రస్తుత ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ప్రభుత్వం తోటి కొట్లాడి సొంత నిధులు తెస్తాడు ప్రభాకర్ రెడ్డి కంటే ఎక్కువ నిధులు తీసుకొచ్చి నియోజకవర్గం కోరుతున్నాము అభివృద్ధికి మేము ఎప్పుడైనా సహకరిస్తామని తెలియజేయడం జరిగింది. టిఆర్ఎస్ నాయకులు తమ సొంత నిధులతో బస్సు షెల్టర్ ను నిర్మిస్తామని ప్రభాకర్ రెడ్డి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. దానికి పర్మిషన్ లేదని మున్సిపల్ అధికారులు ఆపివేయడం జరిగింది ఒక దానికి పర్మిషన్ ఉండటం ఏంది మరొకదానికి లేకపోవడం ఏందని ఆయన తీవ్రంగా విమర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ సామ సుజాత యాదవ రెడ్డి కొండేటి మధు బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెద్ద గోని వెంకన్న ఇరిగి రామన్న తేలుకుంట్ల చంద్రశేఖర్, గీత, రవి దశరథ నర్సిరెడ్డి జగదీష్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట మహిళలు కోటీశ్వరులుగా ఎదగాలి

- మహిళల ఆలోచనలకు వీ-హబ్ అండ
- గ్రామీణ విద్యార్థులే లక్ష్యంగా కొత్త కార్యక్రమాలు
- మహిళా సంఘాలకు ఇప్పటికే రూ.700 కోట్ల రుణాలు
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 19(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వం నిర్దేశించిన కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే లక్ష్యంలో సూర్యాపేట జిల్లా మహిళలు ముందుండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. మహిళలు స్వయం ఉపాధి, వ్యాపార రంగాల్లో రాణించి కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలని సూచించారు.జిల్లా మహిళా శక్తి ఉత్సవాల్లో భాగంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో వుయ్ హబ్ (వీ-హబ్) ఆధ్వర్యంలో నిర్వహించిన బూట్ క్యాంప్ కార్యక్రమానికి బుధవారం కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా మహిళలు తయారు చేసిన వివిధ రకాల ఉత్పత్తులు,పచ్చళ్ళు ,జ్యూట్ బ్యాగులను పరిశీలించి అభినందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వివిధ ఉత్పత్తులు తయారు చేసి వాటిని మార్కెటింగ్ చేసేందుకు ముందుకు వచ్చిన మహిళలను అభినందించారు.మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు.సూర్యాపేట జిల్లాలో మహిళా సంఘాలకు సుమారు రూ.700 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు.ఈ రుణాలను ఇంటి ఖర్చులు,విద్య,వైద్యం కోసం మాత్రమే వినియోగించకుండా వ్యాపారాలు,ఉత్పత్తి యూనిట్ల ఏర్పాటుకు వినియోగించి లాభాలు ఆర్జించాలని సూచించారు.ప్రతి మండలం,ప్రతి గ్రామం నుంచి కనీసం ఒక ఉత్పత్తి యూనిట్ ఏర్పడేలా మహిళలు ముందుకు రావాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. కష్టపడే తపన, కుటుంబ ఆదాయాన్ని పెంచుకోవాలనే సంకల్పం ఉంటే తొలి అడుగు వేయాలని, మహిళల ఆలోచనలు,వ్యాపార ప్రయత్నాలకు వీ-హబ్ అండగా నిలుస్తుందని తెలిపారు.మహిళలు తమ ఉత్పత్తులను అభివృద్ధి చేసుకోవడంతో పాటు మార్కెటింగ్ చేసుకునేందుకు వీ-హబ్ ద్వారా అవసరమైన సలహాలు, సూచనలు అందిస్తామని చెప్పారు.సూర్యాపేటలో మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు చేపడుతున్నామని, త్వరలోనే ప్రారంభిస్తామని వెల్లడించారు. మహిళలకు ఏవైనా సందేహాలు, సూచనలు ఉంటే సోమవారం నుంచి శుక్రవారం వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు 9391609994 నంబర్‌కు ఫోన్ చేసి నివృత్తి చేసుకోవచ్చని తెలిపారు.ఉత్పత్తులు తయారు చేస్తున్న మహిళల కోసం ప్రత్యేకంగా వాట్సాప్ గ్రూప్, వాట్సాప్ ఛానల్ ఏర్పాటు చేయాలని డీఆర్‌డీఓ పీడీని కలెక్టర్ ఆదేశించారు.మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి డీఆర్‌డీఓ పీడీ సన్యాసయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నచిన్న పనులు,వ్యాపారాలు చేసుకుంటున్న మహిళలను గ్రూపులుగా ఏర్పాటు చేసి అత్యున్నత స్థాయికి తీసుకెళ్లే లక్ష్యంతో ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని తెలిపారు.మహిళలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సీఈఓ సీతా పళ్లచుని మాట్లాడుతూ మహిళల కోసం వీ-హబ్ ఏర్పాటు చేయబడిందని,స్థానిక మార్కెట్‌కు పరిమితం కాకుండా తమ ఉత్పత్తులను రాష్ట్ర,జాతీయ స్థాయిలో మార్కెటింగ్ చేసుకునేందుకు వీ-హబ్ సేవలను వినియోగించుకోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం మహిళలపై ఆధారపడి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ నరసింహారావు,అదనపు డీఆర్‌డీఓ పీడీ సురేష్,డీపీఎం అరుణ్‌కుమార్,ఏపీఎంలు,కమ్యూనిటీ కోఆర్డినేటర్లు,స్వయం సహాయక సంఘాల మహిళలు,వీ-హబ్ అసోసియేట్ డైరెక్టర్ జహీర్ అక్తర్ షేక్, ఊహ సజ్జ,వీ-హబ్ బృంద సభ్యులు పాల్గొన్నారు.





# మాదిగ హక్కుల కోసం ఉద్యమమే ఊపిరి..

## - ఎమ్మార్పీఎస్‌కు కొత్త సారథ్యం..

## మండల అధ్యక్షుడిగా మోగిలిపాక యాదగిరి

**భూదాన్ పోచంపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**

ఎమ్మార్పీఎస్ పోచంపల్లి మండల కమిటీ ఎన్నిక సమావేశం మండల కేంద్రంలోని బాలాజీ ఫంక్షన్ హాల్‌లో మండల ఇంచార్జ్ ఇటుకల దేవేందర్ మాదిగ ఆధ్వర్యంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ పోచంపల్లి మండల నూతన అధ్యక్షుడిగా మోగిలిపాక యాదగిరిని నియమించారు. అనంతరం నూతన కార్యవర్గానికి నియామక పత్రాలను అందజేశారు.జిల్లా ఇంచార్జ్ బిర్రు మహేందర్ మాదిగ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ ఫలాలను అర్హులైన వారు అందుకోవాలని సూచించారు. మాదిగ జాతిని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 32 ఏళ్లుగా అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. అసమానతలు లేని సమాజ నిర్మాణమే ఎమ్మార్పీఎస్ లక్ష్యమని, మాదిగ జాతి హక్కులు, ఆత్మగౌరవం కోసం ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.సెప్టెంబర్ 9న వరంగల్ వేదికగా నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మండల వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలుస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని నూతన కమిటీ సభ్యులకు సూచించారు.

నూతన కమిటీ అధ్యక్షుడు మోగిలిపాక యాదగిరి,
అధికార ప్రతినిధి కాంజర్ల గణేష్ మాదిగ,
ఉపాధ్యక్షుడు కొండమడుగు నర్సింహ, ప్రధాన కార్యదర్శి కందుకూరి



పరమేష్,
కార్యదర్శి మూటపురం రాములు మాదిగ,
సహాయ కార్యదర్శి సూరిగురి మధు మాదిగ,
ప్రచార కార్యదర్శి వంగూరి పరమేష్ మాదిగ,
ఎంఎస్‌పీ మండల అధ్యక్షుడు మీసాల నర్సింహ ఉన్నారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ ఇటుకల దేవేందర్ మాదిగ, పిల్లాయిపల్లి గ్రామ సర్పంచ్ పెరుమాళ్ల మహాలక్ష్మి దానయ్య, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు యాకరి నర్సింగరావు, మాజీ మండల అధ్యక్షుడు పాముకుంట్ల బసవయ్య, జిల్లా నాయకులు మచ్చ నర్సింహ, వంగూరి స్వామి, నాయకులు సిరిపంగి మహేష్, కోతులారం యాదగిరి, మొగిలిపాక శంకరయ్య, గోపాల్, యాదగిరి, పాముకుంట్ల దయాకర్, సందేనా పరమేష్, మనే భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎట్టకేలకు ప్రారంభమైన తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం

**దేవరకొండ, పి ఏ పల్లి, ఆగస్ట్ 19,( ప్రజా జ్యోతి ) :**

పి ఏ పల్లి మండలం దుగ్యాల గ్రామంలో ఎంతో కాలంగా సిబ్బంది కొరత మరియు ఇతర సాంకేతిక కారణాల వల్ల ప్రారంభానికి నోచుకోని దుగ్యాల తెలంగాణ మోడల్ స్కూల్ బాలికల వసతి గృహం ఎట్టకేలకు అందుబాటులోకి వచ్చింది. పి ఏ పల్లి మండల విద్యాధికారి శ్రీ దన్నె రాజు ఆధ్వర్యంలో ఈ రోజు వసతి గృహాన్ని ఘనంగా







ప్రారంభించారు. దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న ఈ హాస్టల్ ప్రారంభం కావడంతో విద్యార్థినులు, వారి తల్లిదండ్రులు తీవ్ర సంతోషం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి దన్నె రాజు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంత బాలికలకు సురక్షితమైన వసతి కల్పించడంతో పాటు, వారు ఎలాంటి ఆటంకాలు లేకుండా విద్యాభ్యాసం కొనసాగించేందుకు అనుకూలమైన వాతావరణాన్ని అందించడమే ఈ వసతి గృహం ముఖ్య లక్ష్యమని తెలిపారు. హాస్టల్‌లో ఉండే విద్యార్థినులకు ఎలాంటి లోటుపాట్లు రాకుండా నాణ్యమైన భోజనం, మెరుగైన వసతులు, పరిశుభ్రత మరియు కట్టుదిట్టమైన భద్రత కల్పించాలని సంబంధిత సిబ్బందిని ఆయన ఆదేశించారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ విజయభాస్కర్, పీజీటీ ఉపాధ్యాయురాలు సరిత, పిఇటి మల్లేశ్, హాస్టల్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రత్యామ్నాయ పంటలే వేయాలి: - ఎంపీడిఓ

**నూతనకల్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**

రైతులతో మాట-పంట మార్పిడికి బాట కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని టీక్య తండా, సోమ్లా తండా, తాళ్ళ సింగారం,దిర్శనపల్లి, గ్రామాలలోని రైతులకు బుధవారం ప్రత్యామ్నాయ పంటలపై ఎంపీడీవో సునీత అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎల్ నినో ప్రభావం దృష్ట్యా నీరులేని ఈ పరిస్థితులలో రైతులు తప్పక ఆరుతడి పంటలను వేసుకొని లాభాలు పొందాలని సూచించారు. అనంతరం దిర్శనపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఎంపీసీఎస్ పాఠశాల నూతన బిల్డింగ్ ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి ఎంఎవొ భారతి, సర్పంచ్ లు పాండవుల లింగయ్య, గుగులోతు దీపా శంకర్, జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్, లావుడ్య జ్యోతి సుధాకర్, ఏఈఓ సాయిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు వెంకన్న,ప్రవల్లిక రెడ్డి,వెంకట్ రెడ్డి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పౌర సమాచారం ఇవ్వక పోవడంతో....! మున్సిపల్ కార్యాలయానికి 6వేల జరిమానా విధింపు

**మిర్యాలగూడ, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):-**

మిర్యాలగూడ మున్సిపాలిటీలో జరిగిన అవినీతిపై సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వని మున్సిపల్ కమీషనర్ కార్యాలయ సమాచార అధికారికి రూ.6,000లు జరిమానా విధిస్తూ రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమీషనర్ మొహసిన్ పర్వీన్ ఆదేశించారనిసమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు యద్రమాద కృష్ణారెడ్డి తెలిపారు. మిర్యాలగూడలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2025 ఆగస్టులో మున్సిపల్ పరిధిలో హరితహారం పనులపై కోరిన సమాచారం ఇవ్వలేదని దీంతో సమాచారం కమిషన్ కు ఆశ్రయించగా, దరఖాస్తు దారుకు తక్షణమే సమాచారం ఇవ్వాలన్న కమీషన్ ఆదేశాలు ఇచ్చిందని తెలిపారు. కమిషన్ ఆదేశాలను సైతం అమలు చేయక పోవడంతో మూడు కేసుల్లో రూ.6,000లు జరిమానావిధించిందని, జరిమానా చెల్లించి సమాచారం ఇవ్వాలని ఆదేశించారన్నారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి తొడోజు సాంబయ్యచారి, జిల్లా అధ్యక్షుడు బైరు సైదులు గౌడ్, మిర్యాలగూడ డివిజన్ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ కలీం, పట్టణ అధ్యక్షుడు ఎండీ సల్మాన్, సభ్యులు షేక్ ఆరిఫ్, తుంగతుర్తి రామకృష్ణ పాల్గొన్నారు.



# సన్నాల రైతులు వివరాలు నమోదు చేసుకోండి

**గరిడేపల్లి, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**



ప్రభుత్వం నోటిఫై చేసిన ఏడు రకాల వరి విత్తనాలను సాగు చేసిన రైతులు సన్నాల సాగుకు అందించే రూ.500 బోనస్ పొందేందుకు తప్పనిసరిగా తమ వివరాలను నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి ప్రీతమ్ కుమార్ సూచించారు.ప్రభుత్వం గుర్తించిన బీపీటీ5205 (సాంబమశూరి), ఆర్ఎన్ఆర్ 15048 (తెలంగాణ సోనా), కేఎన్ఎం 1638, హెచ్ఎంటీ సోనా,జై శ్రీరామ్, డబ్ల్యూజీఎల్ 44 (సిద్ధి), కేఎన్ఎం7715 రకాల వరి సాగు చేసిన రైతులు గరిడేపల్లి వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించి స్వీయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలని తెలిపారు. అనంతరం అర్హులైన రైతుల వివరాలను వ్యవసాయ శాఖ అధికారులు ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారని,ఆన్‌లైన్‌లో నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే సన్నాల సాగుకు ప్రభుత్వం రూ.500 బోనస్ అందజేస్తుందని స్పష్టం చేశారు. అర్హులైన రైతులు ఎలాంటి ఆలస్యం చేయకుండా సెప్టెంబర్ 10వ తేదీలోగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో వివరాలు సమర్పించి నమోదు చేసుకోవాలని ప్రీతమ్ కుమార్ కోరారు.

# పంట మార్పిడితోనే రైతులకు మేలు

**ఆరుతడి పంటల సాగుతో నష్టాలను అధిగమించాలి**

**- తహసీల్దార్ ఎల్. మంగ**

**నడిగూడెం, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**

మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో బుధవారం తహసీల్దార్ ఎల్. మంగ ఆధ్వర్యంలో రైతులతో 'రైతులతో మాట.. పంట మార్పిడికి బాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు రైతులతో మాట్లాడిన ఆమె, ప్రస్తుత వాతావరణ పరిస్థితులు, సాగునీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని పంటల సాగులో మార్పులు చేసుకోవాలని సూచించారు.తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో రైతులు వరి సాగుపై ఆధారపడకుండా ఆరుతడి పంటలను సాగు చేయాలని తహసీల్దార్ సూచించారు. తక్కువ నీటితో సాగయ్యే పంటలను ఎంచుకోవడం ద్వారా సాగు ఖర్చులు తగ్గడంతో పాటు వర్షాభావం కారణంగా పంట నష్టపోయే ప్రమాదాన్ని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఆరుతడి పంటలకు అవసరమైన విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి వాటిని పొందాలని సూచించారు.ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వరి సాగు చేసి నష్టపోవద్దని, పంట మార్పిడి విధానాన్ని అవలంబించి మంచి ఫలితాలు సాధించాలని రైతులకు సూచించారు. పంట మార్పిడితో భూసారం మెరుగుపడటంతో పాటు నీటి వినియోగం కూడా తగ్గుతుందని పేర్కొన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సాగు సంబంధిత సమస్యలు, పంటల ఎంపికపై ఉన్న సందేహాలను ఆమె అడిగి తెలుసుకుని వాటిని నివృత్తి చేశారు.రైతులు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకుని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సమస్యల వెలుగులో ఫోటో జర్నలిస్టుల పాత్ర కీలకం..

**- ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా**

**ఫోటో జర్నలిస్టులకు సత్కారం..**

**- జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**






**నల్గొండ ఆగస్టు 19,(ప్రజా జ్యోతి ):**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా కలెక్టరేట్‌లో ఫోటో జర్నలిస్టులు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఫోటో జర్నలిస్టుల పాత్ర ఎంతో కీలకమన్నారు. వంద భావాలను ఒకే దృశ్యంలో ఆవిష్కరించే శక్తి ఫోటోకు ఉందని పేర్కొన్నారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలోని సంఘటనలను కళ్లకు కట్టినట్లు చూపించడంలో ఫోటో జర్నలిస్టుల సేవలు అభినందనీయమన్నారు. అనంతరం కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించగా, ఫోటోగ్రఫీ పోటీల్లో అవార్డులు సాధించిన సాక్షి ఫోటో జర్నలిస్ట్ కంది బజరంగ్ ప్రసాద్, ది హన్స్ ఇండియా ఫోటో జర్నలిస్ట్ ముచ్చర్ల శ్రీనివాస్ గౌడ్‌లను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఫోటో జర్నలిస్టులు ముచ్చర్ల విజయకుమార్, కంది శీను, కారింగు శ్రీను, కనకయ్య, కారింగు వెంకన్న, భవాని ప్రసాద్, జర్నలిస్టులు కత్తుల హరి, గోలి నాగరాజు, వై. సాగర్, మేడి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ రంగానికి పునాది వేసిన మహనీయుడు లూయిస్ డాగ్యూరె



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 19(ప్రజాజ్యోతి):**

ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగ్యూరెను స్మరించుకుంటూ 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని మద్దిరాల మండల కేంద్రంలో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అధ్యక్షుడు రాగిరి మల్లేష్ గౌడ్ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక చిత్రాన్ని బంధించడం మాత్రమే కాదని, మన జీవితంలోని మధుర జ్ఞాపకాలను, ముఖ్యమైన సంఘటనలను భవిష్యత్ తరాలకు అందించే అద్భుతమైన కళ అని అన్నారు. ఫోటోగ్రఫీకి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడంలో లూయిస్ డాగ్యూరె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఫోటోగ్రఫీ రంగంలో పనిచేస్తున్న ప్రతి ఒక్కరూ వృత్తి నైపుణ్యంతో పాటు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి నారాయణ, కోశాధికారి ఆకుల నరేష్, రామలింగం, వెంకన్న, శేఖర్, అశోక్, సంతోష్, చలం, సంపత్, ప్రభాకర్, లింగయ్య, రవి తదితర ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.